జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 29 జూలై 2026
పేజీలు : 8

# ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ మంజూరు చరిత్రాత్మకం




ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్ మంజూరు చారిత్రాత్మకం అని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ సోయంబాపు రావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డిలతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ  చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



భూగర్భ జలాల సంరక్షణకు విస్తృతంగా ఫామ్ పాండ్‌లు నిర్మించుకోవాలి

కౌట్ల (కె) గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

# శ్రీరాంపూర్ ఓసీపీలో బొగ్గు ఉత్పత్తి సమీక్ష





సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు మంగళవారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును  మంగళవారం సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు పనులను సమీక్షించారు. ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, ఎస్‌ఆర్పీ ఓసీపీ అధికారులు, ఆఫ్‌లోడింగ్ కాంట్రాక్టు ప్రతినిధులతో కలిసి గనిలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుత బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్, ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు, ఈ ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించేలా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

# ఆదిలాబాద్ కు ఎయిర్పోర్ట్ మంజూరు పట్ల బిజెపి సంబురాలు



కృషి చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడంనగేష్ కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపిన నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 28, (ప్రజా జ్యోతి)** అదిలాబాదులో ఎయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ నిర్మాణాని కి కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల బిజెపి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. గత 2014 నుండి ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ విమానా శ్రయం మంజూరు కొరకు చేసినా కృషి ఎట్టకేలకు ఫలించింది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎయిర్ పోర్ట్, ఎయిర్ ఫోర్స్ నిర్మాణం కొరకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, వి ద్యుత్ లైన్ల తొలగింపు తదితర పనుల కొరకు రూ 22 78.14 కోట్లు జి.ఓ విడుదల చేసింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధన్యవాద సమావేశంలో పలువురు నాయకులు ఎంపీ కృషిని కొనియాడుతూ అభినందించారు. అనంతరం ఏర్పాటు కార్యక్ర మంలో ఎయిర్పోర్ట్ మంజూరు చేయించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి, రాష్ట్ర ము ఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, ఎంఎల్ఏ పాయల్ శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, నేతలు జీవి రమణ, పాక్స్ చైర్మెన్ వెంకన్న, ప్రశాంత్ కదం, రాజేష్, తులసి రామ్, రాథోడ్ గోపాల్, నానం రమణ, వామన్ పటేల్ గిత్తే, బొండ్ల వెంకట్ స్వామి, బోర రవీందర్, శైలేంద్ర, జాదవ్ రమేష్, స దానంద్, సిద్దార్థ్, మ హేంద ర్, రోహిదాస్, జగదిరావుతో పాటు అనేక మంది బీజేపీ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నా రు.

## పరామర్శ



**నేరడిగొండ, జులై 28 (ప్రజాజ్యోతి):** మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ ఫయాజ్ తండ్రి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ మంగళవారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను పలకరించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్ అడేపు శ్రీకాంత్,బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రాథోడ్ సురేందర్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతులకు లాభాలు తెచ్చే ఫార్మ్ ఆయిల్ పంట సాగుకు ప్రభుత్వం కృషి

**వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**




**ఖానాపూర్ జూలై 28 (ప్రజాజ్యోతి )** రైతులు లాభాలు తెచ్చే పంటలు వార్బ్ ఆయిల్ పండించాలని ఖానాపూర్ శాసనసభ్యులు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, శాస్త్రవేత్తల సూచనల పాటిస్తూ పంటలు పండించి రైతులు బాగుపడాలని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ సాగు పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని, పూర్వకాలపు సేంద్రియ విధానాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మనుషుల నిర్లక్ష్యం, కాలుష్యం వల్లే ఎల్-నినో వంటి ప్రతికూల వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగు, సాగు నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇళ్లు, పొలాల వద్ద ఇంగుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులు చెప్పే ఆచరణ సాధ్యంకాని హైబ్రిడ్ విత్తనాలు, హోమియో ఫెర్టిలైజర్ల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే 'ఆయిల్ పామ్' సాగును ప్రోత్సహించేందుకు మన ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రతీ రైతు తమ పొలం గట్లపై చెట్లు నాటాలని, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు సరైన మార్గదర్శనం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యవసాయ అధికారులను, ఆదర్శ రైతులను కలెక్టర్, ఎమ్మెల్యే మెమెంటోలను అందజేసి అభినందించారు. అనంతరం రైతులకు మొక్కలను అందించి, రైతువేదికలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, ఏంఆర్ఓ రఘునాథ్, ఎంపీడీవో రైసుద్దీన్, ఏడిఏలు శ్రీధర్, రామ్ కిషన్, ప్యాక్స్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అనిత, మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, ఉద్యాన, ఇతర శాఖల అధికారు లు, సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ మంజూరు చరిత్రాత్మకం



సీఎం రేవంత్ రెడ్డికి కృత జ్ఞ తలు

ఆదిలాబాద్ ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్ మంజూరు చారిత్రాత్మకం అని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ సోయంబాపు రావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డిలతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఎయిర్‌పోర్ట్ సాధన కో సం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2,278.74 కోట్లు విడుదల చేస్తూ జీవోజారీ చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం 2009 లోనే ఎయిర్ పోర్ట్ తెస్తామని చెప్పి మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి ఎయిర్‌పోర్ట్‌ను తీసు కువచ్చారని కొనియాడారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలు, పంటల గురించి ప్రస్తావిస్తూ తాను స్వయంగా పండించిన కాప్సికం పంటను మార్కెట్‌కు తీసు కెళ్తే గిట్టుబాటు ధరరాక, స రైన రవాణా సదుపాయాలు లేక రైతులు పడుతున్న ఇ బ్బందులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఆదిలాబాద్ ప్రాంతంలోని రైతులు తమ పంటలను, కూర గాయలను ఇతర ప్రాంతాలకు, ఎగుమతులకు పంపు కోవడానికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, దీనివల్ల రైతులకు మంచి లాభాలు వ స్తాయని తెలిపారు. డిసెం బర్ 31 నాటికి ల్యాండ్ అ క్విజేషన్, విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ వంటి పనులన్నీ పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రా రంభిస్తామన్నారు. ఈ ఎ యిర్‌పోర్ట్ వల్ల ఆదిలాబాద్ తో పాటు చుట్టుపక్కల150 కిలోమీటర్ల పరిధిలోని ప్రజ లకు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ము న్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, టౌన్ ప్రెసి డెంట్ కిజార్ పాషా, హిమ అభిషేక్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బండి దేవిదాస్ చారీ, కరుణాకర్, సంజీవ్ గౌలే, టీటీడీ మాజీ బోర్డు మెంబెర్ అనిల్, జిల్లా మైనారిటీ మెంబెర్ సయ్యద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ప్రేమల, జ్యోతి, కమ్మర్ బేగం, మందాకిని, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ చరణ్ గౌడ్, అలీమ్, ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### భూగర్భ జలాల సంరక్షణకు విస్తృతంగా ఫామ్ పాండ్‌లు నిర్మించుకోవాలి

### కౌట్ల (కె) గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 27 ,( ప్రజాజ్యోతి ).** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు. అంతకుముందు గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్, లక్కంపూర్ గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు






**నేరడిగొండ, జూలై 28 (ప్రజాజ్యోతి):** మండలంలోని పీచర గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్, లక్కంపూర్ గ్రామాల్లో మంగళవారం పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. వర్షాకాలాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాయి.

**ముమ్మరంగా బ్లీచింగ్ పౌడర్ చల్లింపు:**

ఇందులో భాగంగా గ్రామాలలోని ప్రధాన రహదారులు, మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రాంతాలతో పాటు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను విస్తృతంగా చల్లించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్య లోపాల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమంలో పీచర సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్, లక్కంపూర్ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్, ఉప సర్పంచ్ ఆడేం రాజేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆడే పవన్ కుమార్ మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీంరావు పాటిల్



**సోనాల, జులై 28 ( ప్రజాజ్యోతి )** సోనాల గ్రామానికి చెందిన భీంరావు పాటిల్ ను అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భీంరావు పాటిల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి తీసుకెళ్లి వారి ప్రగతి కోసం పాటుపడతాన న్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే మనకొండూరు , మాజీ పార్లమెంట్ సభ్యుడు సోయం బాబురావు,ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్, పరమేశ్వర్ కొల్లెట్కర్, డిసిసి జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్, విచారి విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్,బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గజేందర్, అదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్, డిసిసి కార్యదర్శులకు మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీట్ విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్




**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి)** : నీట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం రాత్రి మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, నీట్ వ్యవహారంతో ప్రాణాలు కోల్పోయిన 21 మంది విద్యార్థులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలవేన శంకర్‌తో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి మాట్లాడుతూ, నీట్ విధానం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం అందించాలని కోరారు. నీట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువతపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీహార్, బెంగాల్, అస్సాం తదితర రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, దేశ విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. రేపటిలోగా కేసులు ఎత్తివేయకపోతే మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు జోగుల మల్లయ్య, కారుకూరి నగేష్, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, ఇలవేని సారంగపాణి, మేకల రాజేశం, సీపీఐ నాయకులు మండ యాదగిరి, మాసు రజిని, తంగెళ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నివాసాలు కలేనా?



-ప్రభుత్వ పథకం పేదలకా! పైరవీకారుల కా!

-ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు దక్కేనా

-నాయకుల పైరవీలకే ప్రాముఖ్యత నా

-ఆవాసం కోసం ఆవేదనేనా

-నిజమైన నిరుపేదలకు మొండి చెయ్యేనా

-ప్రజా పాలనలో పారదర్శకత ప్రకటనలకే పరిమితమా

-అర్హులకు రాజకీయ రంగు


-అర్హులైన నిరుపేదల అంతరంగం

**బోథ్, జూలై 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో నిజమైన నిరుపేదలం అర్హత ఉండి ఆవేదనతో అభ్యర్థిస్తున్నాం. అయ్యా ప్రజా ప్రభుత్వమా, నాయకులారా, ప్రభుత్వ అధికారులారా, మా కాళ్లకు చెప్పులు అరుగుతున్నాయి, ఆవాసాలు మాత్రం అందనంత దూరంలో ఆవేదనగా మిగిలిపోతున్నాయి. ఇకనైనా పారదర్శక ప్రజా ప్రభుత్వమా మేం ప్రకటనలకు పరిమితం కాదు, నిజమైన పేదల పక్షపాత ప్రభుత్వమని నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నివాసాలు నిండు మనసుతో అందించాలని అడుగుతున్నాం. ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇందిరమ్మ నివాసాలు అందుతున్నాయా అంటే ప్రశ్నార్థకంగానే మిగులుతుంది. అర్హులైన పేదలకు సొంతింటి కలగానే మిగిలిపోతుంది ఏమో! గుడిసెలలో నివసించే వారికి ప్రథమ ప్రాధాన్యత అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం. క్షేత్రస్థాయి వచ్చేసరికి నిజమైన తడకల రేకుల షెడ్డులో ఉన్న పేదలకు ఇందిర ఇండ్లు అందుతున్నాయా ఒక్కసారి పరిశీలించండి. అది ఆవాస ఆవేదనగానే మిగిలిపోతుంది. ప్రభుత్వ ప్రకటనలు చూసి ప్రజలు పరవశిస్తుంటే గ్రామాల స్థాయిలో నిజమైన అర్హులకు అందాలంటే రాజకీయ రంగును పులుముకుంటుంది. పైరవీ కారులకి ప్రాధాన్యత అన్నట్లుగా సాగుతుందేమో! క్షేత్రస్థాయిలో పరిశీలించే అధికారులు కాళీ ప్లాట్లు ఉండి అద్దెకు ఉంటున్న నిజమైన కార్మికులకు సొంతింటి కల కష్టం తప్పదం లేదు. గ్రామస్థాయిలో పరిశీలించే అధికారులకు ఇటువంటివి కనిపించకపోవడం దానికి తోడు వినిపించకపోవడం పేదలకు సొంతింటి కల దురదృష్టంగా మారుతుంది. అనడంలో సందేహం లేదు. తెల్ల కాగితాలపై నల్లని రాతలు రాసి అధికారులకు లెటర్లుగా చూయిస్తే చాలు అర్హత ఉన్నా లేకున్నా పరిశీలించి మంజూరు చేయడమే అన్నట్లుగా సాగుతుందేమో! ఇంకెన్నాళ్లు మా పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోవా! నిజమైన అర్హులకు న్యాయం దక్కేనా ప్రజా ప్రభుత్వంలో?బోథ్ మండల వ్యాప్తంగా గ్రామాలలో నివసించే నిజమైన నిరుపేదలను అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా ఉన్నతాధికారులు ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సొంతింటి కల దక్కని నిజమైన నిరుపేదలు నిరాశగా నివేదిస్తున్నారు. రాజకీయ అండదండలు ఉన్న వాళ్లకే ఆవాసాలుగా మారుతున్నాయేమో అన్నట్లుగా సాగుతున్నది. మా అర్జీలు చెత్తబుట్టకే పరిమితమైతున్నా యేమో. పేద ప్రజల కోసం ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెడుతుంటే అవి పైరవీ లుగా మారుతున్నాయేమో! మా కలల సౌధాలు కలగానే మిగిలి పోవాలా! కష్టాల కన్నీరు గానే మారిపోవాలా? ఇందిరమ్మ ఇండ్లు అంటే ఇంకా ఎక్కడి అన్న చందంగా తయారైనట్లుగా అగుపిస్తున్నది. మా ఆవేదన అంతరంగాన్ని ఆవిష్కరిస్తున్నాం. అయ్యా ప్రజా ప్రభుత్వమా, అధికారులారా అర్థం చేసుకొని నిజమైన నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడండి.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగంను మరింత బలోపేతం చేస్తాం



జిల్లా అధ్యక్షుడు కోలేట్కర్ పరమేశ్వర్



DR. KAVVAMPALLY SATYANARAYANA
MBBS,MS (Gen. Surg)
M.L.A-MANAKONDUR
TPCC SC CELL CHAIRPERSON

Dt: [illegible]

APPOINTMENT ORDER

In consultation with Sri. Kolatkar Parameshwar, Adilabad District Congress Committee SC Department Chairman the proposal for the appointment of vice president, General Secretaries, Secretaries, Spoke Person and media in charge of SC Department approved with immediate effect.

| Sl.No. | NAME | DESIGNATION | PHONE NO. |
|---|---|---|---|
| 1 | SHIVAJI KAMBLE | VICE PRESIDENT | [illegible] |
| 2 | BABULA JAIPAL | VICE PRESIDENT | [illegible] |
| 3 | BHOAMETHA NARSAIAH | VICE PRESIDENT | [illegible] |
| 4 | MADE VITTAL | VICE PRESIDENT | [illegible] |
| 5 | BIRADE LAZAR | VICE PRESIDENT | [illegible] |
| 6 | MANTHANI SANGA | GENERAL SECRETARY | [illegible] |
| 7 | BHEEM RAO PATIL | GENERAL SECRETARY | [illegible] |
| 8 | MARLA LINGANNA | GENERAL SECRETARY | [illegible] |
| 9 | MANE SANTOSH | GENERAL SECRETARY | [illegible] |
| 10 | KOTHUR LAXMAN | GENERAL SECRETARY | [illegible] |
| 11 | DUTA RAJESHWAR | GENERAL SECRETARY | [illegible] |

[illegible]
MLA

Res: [illegible]

**జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం కార్యవర్గం, మండల అధ్యక్షుల నియామకాల జాబితా విడుదల**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 28, (ప్రజా జ్యోతి)** జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ (టీపీసీసీ) ఎస్సీ విభా గం రాష్ట్ర అధ్యక్షులు (ఎమ్మె ల్యే) కవ్వంపల్లి సత్యనారా యణ ఆదేశాల మేరకు, జి ల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షుల నియా మకాల చేపట్టి వారి జాబి తాను విడుదల చేసినట్లు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్లడం, సం క్షేమ పథకాల అమలు పై పర్యవేక్షణ చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎస్సీ విభాగంలో కూడా సామాజిక సమతుల్యాన్ని పాటిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులని యామకాలు చేపట్టామని, పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న నాయకులకు బాధ్యతలు అప్పగించామని పరమేశ్వర్ కోలేట్కర్ తెలిపారు.ఈ నియామకాల ద్వారా జిల్లా వ్యాప్తంగా ఎస్సీ విభాగంను మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందు కు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపు చ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు(ఎమ్మెల్యే) కవ్వంపల్లి సత్యనారాయణ, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఎస్సీ విభాగం అబ్జర్వర్ రాష్ట్ర వైస్ చైర్మన్ సమ త సుదర్శన్, డిసిసి అధ్య క్షులు డా,,నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లాలో ఎస్సీ విభాగం ను మరింత పటిష్టంగా నిర్మిం చేందుకు ఈనియామకాలు దోహదపడతాయని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులందరికీ అభినందనలు తెలియజే స్తూ, పార్టీ ఆశయాలకు అ నుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సామా జిక న్యాయం సాధన కోసం, కాంగ్రెస్ పార్టీ విజయానికి ని రంతరం కృషి చేయాలని తెలిపారు.

## మణుగూరు పీకే ఓసి--2 బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

**జెన్కో ద్వారా ప్రైవేటీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి పి. మాధవ నాయక్**





**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** మణుగూరు పీకే ఓసి--2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంద ని, జెన్కోను వేలంపాటలో పోటీకి దింపడం ద్వారా ప్రైవేటీకరణ కు అవకాశం కల్పిస్తోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి పి. మాధవ నాయక్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు బి. రామ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని, 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడకు భంగం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి--2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ వేలంపాటలో సింగరేణితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ జెన్కోను కూడా పాల్గొనేందుకు అనుమతించడం సింగరేణి ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో తాడిచెర్ల--1 బొగ్గు బ్లాక్ను జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించడం వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో అమలు చేయాలని ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సింగరేణికి దక్కాల్సిన బొగ్గు బ్లాకులను ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే విధానం చివరకు సింగరేణి బలహీనతకు, కార్మికుల ఉపాధికి, రాష్ట్ర ప్రజల ఆస్తికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం నిజంగా సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉంటే మణుగూరు పీకే ఓసి--2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ను సింగరేణికే దక్కేలా చర్యలు తీసుకోవాలని, జెన్కోను వేలంపాట పోటీ నుంచి ఉపసంహరించుకునేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని, సింగరేణి ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలు కొనసాగితే సంస్థ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని మణుగూరు పీకే ఓసి--2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ సింగరేణికే దక్కేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జీవీ కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, అజ్మీరా వెంకటేశ్వర్లు, మొగిలిపాక రవి, కోదండరాం, శైలేష్, భూపతి రాజు, వీర కుమార్, ఠాకూర్, వీరన్న, నరేష్, జి. మోహన్‌రావు, ఎం. శ్రీనివాస్, గంగం చందర్, అల్లి ప్రకాష్, చంద్రశేఖర్, వద్దే కాసులు, బి. రవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి అంజమ్మకు న్యాయం..



## అధికారుల నిర్లక్ష్యంపై బీసీ సంఘాల ఆగ్రహం

**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష రాసినప్పటికీ గైర్హాజరైనట్లు నమోదు చేసి ఫెయిల్ చేసిన విద్యార్థిని సిద్ధి అంజమ్మకు ఎట్టకేలకు న్యాయం జరిగిందని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ ఘటనకు కారణమైన జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పూలే భవన్‌లో బాధిత విద్యార్థిని సిద్ధి అంజమ్మతో కలిసి బీసీ సంఘాల నాయకులు మంగళవారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దండేపల్లి మండలానికి చెందిన సిద్ధి అంజమ్మ ఈ ఏడాది జూన్‌లో నిర్వహించిన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైనప్పటికీ, అధికారులు ఆమెను గైర్హాజరైనట్లు నమోదు చేసి ఫెయిల్ చేశారని తెలిపారు. తాను పరీక్ష రాశానని, తన జవాబు పత్రం ఏమైందో తేల్చాలని విద్యార్థిని పలుమార్లు అధికారులను ఆశ్రయించినా స్పందన రాలేదన్నారు. అనంతరం ఆమె రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైదరాబాద్‌లో రాష్ట్ర పరీక్షల విభాగం సంచాలకులను కలిసి ఫిర్యాదు చేయగా విచారణలో ఆమె పరీక్ష రాసిన విషయం నిర్ధారణ అయిందన్నారు. అనంతరం జవాబు పత్రాన్ని గుర్తించి మూల్యాంకనం నిర్వహించి ఉత్తీర్ణత మార్కులు కేటాయిస్తూ ఆమెను ఉత్తీర్ణురాలిగా ప్రకటించారని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు, పాత్రికేయులు మానవత్వంతో అండగా నిలవడంతోనే సిద్ధి అంజమ్మ తన న్యాయపోరాటాన్ని కొనసాగించగలిగిందని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంకా ఎంతమంది పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. విద్యార్థిని తల్లి తప్పుడు సమాచారం ఇచ్చిందంటూ ఆమెపై పోలీసు కేసు నమోదు చేయించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించే పన్నుల ద్వారానే ప్రభుత్వ అధికారులకు వేతనాలు అందుతున్నాయని, పేదల విద్యా హక్కులను పరిరక్షించడం ప్రతి అధికారి బాధ్యత అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదల విద్యా హక్కులను కాపాడడానికే ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బాధిత విద్యార్థిని సిద్ధి అంజమ్మ, ఆమె తల్లి తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటిస్ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అవగాహన ర్యాలీ ప్రారంభం**




**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** హెపటైటిస్ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం అని మంచిర్యాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు .ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం హెపటైటిస్ (కాలేయ వ్యాధులు)పై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా-శిశు సంరక్షణ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకుల్లో హెపటైటిస్ వ్యాధులపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే వైరల్ వ్యాధి అని, ఇది హెపటైటిస్-ఏ, బి, సి, డి, ఈ వైరస్‌ల ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. కలుషిత రక్తం ఎక్కించడం, కలుషిత సూదుల వినియోగం, తల్లి నుంచి శిశువుకు సంక్రమణ, అపరిశుభ్రమైన నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వంటి కారణాలతో ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. హెపటైటిస్‌ను "మౌన వ్యాధి"గా అభివర్ణిస్తూ, ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా కాలేయానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. దీనివల్ల జీర్ణక్రియ దెబ్బతిని ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మద్యపానం, మత్తు పదార్థాల వినియోగం, అనారోగ్యకర జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత లోపం కూడా కాలేయ వ్యాధులకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా డిస్పోజబుల్ సిరంజీలను మాత్రమే వినియోగించాలని, ప్రతి శస్త్రచికిత్సకు ముందు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స పొందడం, హెపటైటిస్-బి టీకా వేయించుకోవడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు .వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందికి హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ హెపటైటిస్‌పై అవగాహన పెంపొందించుకుని అవసరమైన పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకుల వైద్యులు తమ పరిధిలో హెపటైటిస్ పరీక్షలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైరల్ హెపటైటిస్ జిల్లా కోఆర్డినేటర్ మధు, సీహెచ్‌వోలు పుట్ట సత్తయ్య, కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్‌దేవ్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ అమన్, డాక్టర్ రమ్య, ఆశా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ ఎగ్గడి భాస్కర్






**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ దేవయ్య, ఎస్ఐ విక్రమ్ పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, రిసెప్షన్ సెంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో సమావేశమై ఆన్‌లైన్‌లో కేసుల నమోదు, వివరాల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల ఫైళ్లు, క్రైమ్ రికార్డులు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, నమోదైన కేసులు, పెండింగ్ వ్యవహారాలపై సీఐ దేవయ్య, ఎస్ఐ విక్రమ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి సీసీ కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రహదారి భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వాటి అవసరంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలో ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, ఎస్ఐ విక్రమ్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీల నిర్వహణ



సారంగాపూర్, జూలై 28,(ప్రజా జ్యోతి) ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జామ్‌లో పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగాపూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్ ఖాన్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పులుల ప్రాధాన్యతపై అవగాహన పెంచుతాయని తెలిపారు. భవిష్యత్ తరాలు ప్రకృతి, అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ బీట్ అధికారులు వెన్నెల, సుజాతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రత లేని గనుల్లో బొగ్గు ఉత్పత్తి అవసరం లేదు

**జెట్టి శంకర్రావు**
**ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 28, జూలై, (ప్రజాజ్యోతి):** బొగ్గు గని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించలేని వ్యవస్థతో బొగ్గు ఉత్పత్తి చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలు పేరుతో కార్మికుల భద్రతను బలహీనపరిచే చర్యలు చేపడుతూ, బొగ్గు గనుల్లో అత్యంత కీలకమైన భద్రతా వ్యవస్థలను నిర్వీర్యం చేయడం ఆందోళనకరమన్నారు. గనుల్లో కార్మికుల ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ వ్యవస్థను రద్దు చేసేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను ఐఎన్టీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు జెట్టి శంకర్రావు తెలిపారు. కార్మికుల ప్రాణాల కంటే ఉత్పత్తికే ప్రాధాన్యం ఇచ్చే విధానాలను ఐఎన్టీయూసీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. గనుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, కార్మికుల హక్కులు, భద్రతకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్‌ను అడ్డం పెట్టుకుని రక్షణ బడ్జెట్‌ను కుదించే ప్రయత్నాలను యాజమాన్యాలు విరమించుకోవాలని, కార్మికుల ప్రాణాలకు మరింత భద్రత కల్పించేందుకు రక్షణ బడ్జెట్‌ను పెంచాలని జెట్టి శంకర్రావు కోరారు. తెలంగాణ రాష్ట్ర తలమానికమైన సింగరేణి సంస్థ భవిష్యత్తును పరిరక్షించడం, కార్మికుల హక్కులను కాపాడమే లక్ష్యంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ కార్యాచరణ కొనసాగుతోందని తెలిపారు. కార్మికుల ప్రాణాల రక్షణ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని హెచ్చరిస్తూ, లేబర్ కోడ్స్‌ను అడ్డం పెట్టుకుని కార్మికుల భద్రతను దెబ్బతీసే చర్యలు కొనసాగితే ఇతర కార్మిక సంఘాలతో కలిసి తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం మౌలిక సదుపాయాలు కల్పించాలి

### హెచ్ఎంఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్

### హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో మేయర్‌కు వినతిపత్రం



**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని అడ్డా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి ప్రత్యేక స్థలం, షెడ్లు, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హెచ్ఎంఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు ప్రతిరోజూ ఓవర్‌బ్రిడ్జి ప్రాంతం, ముక్రం చౌరస్తా వద్ద రోడ్లపై నిలబడి పనుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రత్యేక అడ్డా స్థలం లేకపోవడంతో ఎండ, వర్షం, ట్రాఫిక్ రద్దీ మధ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్పొరేషన్ వెంటనే అడ్డా కార్మికుల కోసం శాశ్వత ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని, ఆ స్థలంలో ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే షెడ్లు నిర్మించాలని కోరారు. అలాగే స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, మహిళలు--పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, కూర్చునేందుకు బెంచీలు వంటి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అడ్డా కార్మికులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలతో కూడిన అడ్డా స్థలాన్ని అభివృద్ధి చేసి, కార్మికులు గౌరవప్రదమైన, సురక్షితమైన వాతావరణంలో పనుల కోసం వేచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ చేసిన ఈ డిమాండ్లను మేయర్, మున్సిపల్ అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని నరెడ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సాయికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, నాయకులు ఎండి హుస్సేన్, అగ్గు మహేష్, పల్లపు శ్రీనివాస్, పెద్దపల్లి సూరయ్య, కొండు రాజు, గుండ్ల లక్ష్మణ్, దున్నపోతుల రమేష్, ముడేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**



**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఐబీ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా ఈ అంశంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నా యని విమర్శించారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీలలో 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, అలాగే 11 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టడం లేదో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 10 శాతం కూడా లేని అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం, బీసీలకు వారి జనాభాకు అనుగుణమైన రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోవడం వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. దేశం సుస్థిరంగా అభివృద్ధి చెందాలంటే "ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత" అనే సూత్రాన్ని అమలు చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, శకపూర్ భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, గగ్గూరి రాజన్న, మహమ్మద్ లతీఫ్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ తర్వాత రికవరీ నోటీసులా... లేక విశ్రాంత కార్మికుడికి శిక్షా?

**మాజీ ఉద్యోగులకు సింగరేణి నోటీసులపై ఆందోళన**

**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో దశాబ్దాల పాటు సేవలందించి, సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన విశ్రాంత ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం అండర్‌గ్రౌండ్ అలవెన్స్ పేరుతో రికవరీ నోటీసులు జారీ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఉద్యోగంలో ఉన్న సమయంలో ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకుండా, పదవీ విరమణ పొందిన తర్వాత ఆడిట్ అభ్యంతరాల పేరుతో వసూళ్లకు దిగడం న్యాయసమ్మతమేనా? లేక విశ్రాంత ఉద్యోగులకు విధిస్తున్న శిక్షనా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. సంస్థ అవసరాల మేరకు యాజమాన్యమే అండర్‌గ్రౌండ్ విధుల నుంచి సర్ఫేస్ విధులకు బదిలీ చేసిన ఉద్యోగులకు అప్పటి నిబంధనల ప్రకారమే వేతనాలు, అలవెన్సులు చెల్లించింది. అలాంటి పరిస్థితుల్లో కారుకూరి గోపాల్ వంటి మాజీ ఉద్యోగులకు ఎన్నో సంవత్సరాల తర్వాత రికవరీ నోటీసులు ఇవ్వడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉద్యోగి ఎలాంటి తప్పు చేయనప్పుడు, యాజమాన్య నిర్ణయాల ఫలితంగా చెల్లించిన మొత్తాలకు ఇప్పుడు వారినే బాధ్యులను చేయడం సమంజసం కాదని విశ్రాంత ఉద్యోగులు అంటున్నారు. ఇప్పటికే పెరుగుతున్న జీవన వ్యయం, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పెన్షనర్లపై అదనపు ఆర్థిక భారం మోపడం మానవతా దృక్పథానికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగి మోసం చేయకపోయినా లేదా తప్పుడు సమాచారం ఇవ్వకపోయినా, యాజమాన్యం పొరపాటున చెల్లించిన మొత్తాలను పదవీ విరమణ తర్వాత తిరిగి వసూలు చేయరాదని భారత సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో స్పష్టం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. అయితే, ఈ తరహా రికవరీ నోటీసులు ఒక్క కారుకూరి గోపాల్‌కే జారీ చేశారా? లేక గతంలో ఆయన మాదిరిగానే యాజమాన్యం ఆదేశాలతో సర్ఫేస్ విధుల్లో పనిచేసిన మరికొందరు మాజీ ఉద్యోగులకు కూడా ఇదే విధమైన





నోటీసులు పంపించారా? అనే విషయాన్ని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో పలువురు అభిప్రాయపడుతున్నారు.

**రికవరీలు చేయడం పూర్తిగా అన్యాయం : సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ .....**

ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ, కంపెనీ అవసరాల దృష్ట్యా సర్ఫేస్ విధుల్లో పనిచేసిన ఉద్యోగులపై అండర్‌గ్రౌండ్ అలవెన్స్ పేరుతో రికవరీలు చేయడం పూర్తిగా అన్యాయమని అన్నారు. ఆడిట్ అభ్యంతరాల పేరుతో పదవీ విరమణ పొందిన ఉద్యోగులపై ఎలాంటి రికవరీలు చేయరాదని, ఇప్పటికే జారీ చేసిన రికవరీ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుని, ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# కవ్వాల్ టైగర్ జోన్ లో పర్యటించిన పీసీసీఎఫ్

**జన్నారం,జూలై28(ప్రజాజ్యోతి)** కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం డివిజన్ లో మంగళవారం రాష్ట్ర అటవీ సంరక్షణ అధికారి (పీసీసీఎఫ్) వినయ్ కుమార్ పర్యటించారు. టైగర్ జోన్ లోని ఇందన్ పెల్లి రేంజ్ భర్తనపేట బీట్ లో ఉన్న వాచ్ టవర్ ను సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో ఎకో టూరిజం (ఈసీ) సెంటర్ ను పరిశీలించారు. ఈసీ సెంటర్ నిర్వహణపై ఫారెస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంతకు ముందు ఫారెస్ట్ సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించారు. ఆయన వెంట మంచిర్యాల సీసీఎఫ్ శాంతారాం,మంచిర్యాల డీఎఫ్ వో రాహుల్



కిషన్ జాదవ్,జన్నారం ఎఫ్ డీవో రామ్మోహన్,జన్నారం,ఇందన్ పెల్లి,తాళ్లపేట రేంజ్ ఆఫీసర్లు బాబా ఖాదర్ వలీ,లక్ష్మీనారయణ, వికాస్ తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కి సన్మానం

**జన్నారం,జూలై28(ప్రజాజ్యోతి)**జన్నారం మండల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే ఎన్నికైన గోలి రాము ను మంగళవారం రోజున మండలానికి చెందిన పలువురు ఘనంగా సన్మానించి గంగాదేవి పుస్తకాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని,నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోలి చందు,కొండపెల్లి మహేష్,కోడె సృజన్,సందవేని పవన్,మూగల వెంకటేష్ లు పాల్గొన్నారు.



## ఎస్టిపిపి డిస్పెన్సరీలో వైద్య సేవలపై సీఎంఓ ఆకస్మిక తనిఖీ



**జైపూర్, జూలై 28:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లోని మంగళవారం డిస్పెన్సరీని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఉద్యోగులు, కార్మికులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు, డిస్పెన్సరీ పనితీరును పరిశీలించి అక్కడి వైద్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఎస్టిపిపి ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా ప్రభావిత గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులు, కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం పీరియాడికల్ మెడికల్ ఎగ్జామినేషన్ కోసం ఇతర ఏరియా ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఎస్టిపిపి డిస్పెన్సరీలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు మరింత సౌకర్యవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ తనిఖీలో డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డా. జానకి, సీనియర్ స్టాఫ్ నర్స్ రాజమణి, వార్డ్ అసిస్టెంట్లు రాజు, తిరుపతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మైనింగ్ సూపర్వైజర్‌పై అసభ్యంగా ప్రవర్తించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

**ఇందారం గనిలో మైనింగ్ స్టాఫ్, ఉద్యోగుల నిరసన**

**ప్రాజెక్ట్ మేనేజర్‌కు మెమోరాండం**



**మంచిర్యాల, 28, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియ ఇందారం గ్రూప్ పరిధిలోని అండర్‌గ్రౌండ్ గనిలో విధులు నిర్వహిస్తున్న ఓ మైనింగ్ సూపర్వైజర్‌పై సంబంధిత ఇంజనీర్ అధికారి అకారణంగా అసభ్య పదజాలంతో దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తూ, సంబంధిత అధికారిపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మైనింగ్ స్టాఫ్ సభ్యులు, ఇతర ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నిరసనగా మంగళవారం ఇందారం గనిలో మైనింగ్ స్టాఫ్ సభ్యులు, ఉద్యోగులు కలిసి నిరసన వ్యక్తం చేసి, గ్రూప్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. నాగన్నకు మెమోరాండం సమర్పించారు. ఉద్యోగులతో అవమానకరంగా వ్యవహరించే అధికారులపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ సభ్యులు అన్వేష్ రెడ్డి, రమణ కుమార్, చుంచు వెంకటేష్, శెట్టి శంకరయ్య, తోట వేణు, శ్రీనివాస్, బద్రి ప్రవీణ్, రవీందర్, నరేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎకోసెన్సిటివ్ పరిధి తగ్గింపు పై ప్రతి పాదనల పంపించాం.డి.ఎఫ్.ఓ



**జన్నారం,జూలై28(ప్రజాజ్యోతి)**కవ్వాల్ టైగర్ జోన్ లో ఎకో సెన్సిటివ్ జోన్ ను 10 కిలోమీటర్ల నుండి ఒక కిలోమీటర్ కు తగ్గించాలని అటవీశాఖ నుండి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు మంచిర్యాల డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. జన్నారం మండల కేంద్రంలోని అటవీశాఖ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైగర్ జోన్ లో ఉన్న నిబంధనల కారణంగా జన్నారం మండలం పరిధిలో ఉన్న గోదావరి లోని ఇసుక వినియోగానికి ఆవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి తగ్గింపుకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే గోదావరి నుండి ఇసుకను అవసరాల కోసం వినియోగించు కోవానికి అటవీ శాఖ నుండి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఎకో సెన్సిటివ్ పరిధి తగ్గింపు పై అటవీ శాఖ నుండి పంపించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలోఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో జన్నారం ఎఫ్ డీవో రామ్మోహన్ తదితరులున్నారు.

## చీకట్లో కస్తూర్బా హాస్టల్ బాట

స్ట్రీట్ లైట్ల కోసం వినతి



**జైపూర్ జూలై 28 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల హాస్టల్‌కు హైవే నుంచి వెళ్లే సీసీ రోడ్డుపై స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది, తల్లిదండ్రులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఆ ప్రాంతంలో పాములు, ఇతర విషసర్పాలు సంచరించే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రమాద భయం నెలకొన్నట్లు తెలిపారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జైపూర్ ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులతో సమన్వయం చేసి హైవే నుంచి కస్తూర్బా హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న సమస్యగా కనిపించినా, ప్రతి రోజు వందలాది మంది ప్రయాణించే ఈ మార్గంలో వెలుతురు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి. వెంకటేష్ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్. మల్లేష్ బీఆర్ఎస్ మిట్టపల్లి నాయకుడు పాల్గొన్నారు.

# నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, రోజువారీ ఉత్పత్తి ఉత్పాదకత పెంచాలి

**సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు**

**శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాల సాధనపై అధికారులతో సమీక్ష**



**మంచిర్యాల, 28, జులై (ప్రజా జ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని భూగర్భ గనులు, ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకతపై సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు మంగళవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు.శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో ఉపరితల గనుల ప్రాజెక్టు అధికారులు, భూగర్భ గనుల గ్రూప్ ఏజెంట్లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, రోజువారీ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, లక్ష్య సాధనకు చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి గనిలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని డైరెక్టర్ సూచించారు.అనంతరం ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టర్లతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు ఓపెన్‌కాస్ట్ గనుల్లో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి తప్పనిసరిగా సాధించాలని, ఒప్పంద నిబంధనల మేరకు ప్రతిరోజూ ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పనులు చేపట్టాలని గుత్తేదారులను ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఓబీ తొలగింపు పనులు కొనసాగించాలని సూచించారు.భూగర్భ గనుల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూనే ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కె. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (క్వాలిటీ) వీరభద్రం, ఎస్వోటూ జీఎం కృష్ణప్రసాద్, శ్రీరాంపూర్ ఓసీ ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐకే ఓసీ ఇన్‌చార్జి పీఓ నాగన్న, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఏరియా ఇంజనీర్ సురేష్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఏరియా స్టోర్స్) మల్లయ్య, ఎస్ఆర్‌పీ ఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, ఇతర అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఓసీపీలో బొగ్గు ఉత్పత్తి సమీక్ష





**నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలి**

**సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు**



**మంచిర్యాల, 28, జులై (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు మంగళవారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును మంగళవారం సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు పనులను సమీక్షించారు. ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, ఎస్ఆర్పీ ఓసీపీ అధికారులు, ఆఫ్‌లోడింగ్ కాంట్రాక్టు ప్రతినిధులతో కలిసి గనిలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రస్తుత బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్, ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు, ఈ ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించేలా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.శ్రీరాంపూర్ ఏరియా మొత్తం ఉత్పత్తిలో శ్రీరాంపూర్ ఓసీపీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, వర్షాకాలంలో ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులకు, ప్రైవేట్ కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వార్షిక లక్ష్య సాధనకు అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, యాక్టింగ్ మేనేజర్ మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, డిప్యూటీ ఎస్ఎస్ఓ సంపత్, రక్షణ అధికారి శ్రీధర్‌రావు, ఏరియా ఇంజనీర్ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.